

వాంకిడి: మాట్లాడుతున్న అడిషనల్ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్

## మెరుగైన వైద్యం అందించాలి

### అడిషనల్ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్

వాంకిడి,అక్టోబర్ 5: ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అడిషనల్ డీఎంహెచోవో సుధాకర్ నాయక్ పేర్కొన్నా రు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది స్థానికంగాఉంటూ, రోగులకు సేవలు అందిస్తూ కాన్పుల సంఖ్య పెంచాలని ఆదేశించారు. కాగా వైద్యాధి కారి వినయ్ ఆధ్వర్యంలో చౌపన్ గూడలోని కొంలాం గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రవిదాస్, భగవంత్ దాస్ తదితరులు ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

వాంకిడి,అక్టోబర్ 5: మండల కేంద్రంలోని శివశంకర మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ఎఫ్పీసీ ముఖ్య కార్యనిర్వహణాధి కారిగా పనిచేయడానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం మహేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ అగ్రికల్చర్, అలాగే వ్యవసాయంలో అనుభవం కలిగి ఉండడంతో పాటు ఎఫ్పీసీలో సభ్యత్వం కలిగిన వారు అర్హులని తెలిపారు. అర్హు లైన అభ్య ర్థులు ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలు కోసం ఐకేపీ కార్యాలయంలో సంప్రదించాలని ఏపీఎం కోరారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ



అడ గ్రామంలో మహిళ లకు చీరెలను అందజేస్తున్న జడ్పీటీసీ నాగేశ్వర్‌రావు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 5: మండలంలోని అడ, చిర్రకుంటా, తుంపల్లి గ్రామాల్లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న దసరా కానుక బతుకమ్మ చీరెలను జడ్పీటీసీ అరిగెలా నాగేశ్వరరావు ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్ పీవో ఉమర్ హుసేన్, ఎంపీవో ప్రసాద్, స్థానిక సర్పంచ్‌లు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**• మత్స్యకారుల అభివృద్ధికి కృషి**

మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆసిఫాబాద్ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎంపీపీ మల్లికార్జున్ తో కలిసి మండలంలోని వట్టివాగు ప్రాజెక్ట్‌లో చేపపిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి రామకృష్ణ, నాయకులు వెంకటేశ్, రాజేశం, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కోట ప్రశాంత్, సోనేరవు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం నిధులే సాక్ష్యం..

- **నియోజక వర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధుల వరద**
- **ఫలిస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు కృషి**
- **60కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు**
- **తీరనున్న దారి కష్టాలు**
- **హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 5: నీళ్లు, నిధులు,నియామకాల కోసం ఏర్పడ్డ బంగారు తెలంగాణ రాష్ట్రం లో ఒక్కొక్కటిగా సాకారమవుతున్నాయి. ఆ నాడు అభివృద్ధికి దూరమై కనీస సౌకర్యాలు నోచుకోని ఏండ్ల చరిత్ర కలిగిన ఆసిఫాబాద్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు హయాంలో నిధుల వరద పారుతున్నది. నియోజక వర్గంలోనీ రోడ్లు లేని గ్రామాలకు బీటీ రోడ్ల మంజూరు కోసం ఎమ్మెల్యే ఆత్రం సక్కు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులతో, అధికారులతో ప్రత్యేక సమావేశమై రోడ్ల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు కృషి చేశారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగా నియోజవర్గంలోని వివిధ మండలాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది.

**• నిధుల వరద**

నియోజవర్గంలోని రోడ్ల నిర్మాణానికి నిధులు వరద పారుతున్నది. దీంతో గిరి రోడ్లకు మహర్దశ రానుంది. గత నెల సెప్టెంబర్ 12న 12 గ్రామాల రోడ్ల నిర్మాణానికి 12 కోట్ల 55 లక్షలు, అలాగే సెప్టెంబర్ 26న 12 కోట్ల 96 లక్షల రూపాయల నిధులను పలు గ్రామాల బీటీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేసిన విషయం తెల్సిందే. కాగా తాజాగా ఈ నెల 4న నియోజవర్గంలో బీటీ రోడ్ల సౌకర్యం లేని 57 గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.60 కోట్ల 40 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**• ఫలించిన ఎమ్మెల్యే కృషి**

ఆది నుంచి ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు నియోజక వర్గంలోని బీటీ రోడ్లు లేని గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, సంబంధిత శాఖ మంత్రులు, కార్యదర్శులు, అధికారులతో ప్రత్యేక సమావేశమై సమస్యల పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బీటీ రోడ్ల నిర్మాణానికి మూడు దఫాలుగా నియోజకవర్గానికి రూ. 85కోట్ల 91 లక్షలను రోడ్ల నిర్మాణానికి మంజూరు చేసింది. దీంతో ఎమ్మెల్యే ఆత్రం సక్కు కృషి ఫలించింది.

**• 57 గ్రామాలకు రూ.60 కోట్ల 40 లక్షలు**

ఆసిఫాబాద్ మండలం మోవాడ్ రోడ్ నుంచి కొత్త దేమ్మిదిగూడ వరకు 105లక్షలు, ఆసిఫాబాద్ మండలం మోవాడ్ నుంచి గంటల్‌గూడ వరకు 105లక్షలు,ఆసిఫాబాద్ మండలం గుండి నుంచి కనర్గావ్ వరకు రూ.175లక్షలు, ఆసిఫాబాద్ మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి సాలెగూడవరకు రూ.70లక్షలు, ఆసిఫాబాద్ మండలం చందుగూడ నుంచి మందేపల్లి వరకు రూ.105 లక్షలు, వాంకిడి మండలం వెలిగి నుంచి సోయంగూడ వరకు రూ.140లక్షలు, వాంకిడి మండలం లైన్ గూడ నుంచి అఖిని వరకు రూ.70లక్షలు, వాంకిడి మండలం



సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న ఎమ్మెల్యే సక్కు

ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి లెండిగూడ వరకు రూ.70లక్షలు, వాంకిడి మండలం కైరిట్ నుంచి మాచిగూడ వరకు 70లక్షలు, వాంకిడి మండలం పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి నగరిగుట్ట వరకు రూ.35లక్షలు, వాంకిడి మండలం ఇందాని వాగు నుంచి గాఢమర్గ్ వరకు రూ.280లక్షలు, వాంకిడి మండలం పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఖానాపూర్ వరకు 140లక్షలు, వాంకిడి మండలం ఎనోలి నుంచి కోలంగూడ వరకు రూ. 140లక్షలు, రెబ్బెన మండలం మెయిన్ రోడ్డు నుంచి ఖైరిగూడ వరకు రూ.140లక్షలు, రెబ్బెన మండలం మెయిన్ రోడ్డు నుంచి కొండపల్లి వరకు రూ.105లక్షలు, రెబ్బెన మండలం మెయిన్ రోడ్డు నుంచి రాళ్ళపేట వరకు రూ.70లక్షలు,సిర్పూర్ యూ మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి జైర్లఘాట్ వరకు రూ.105 లక్షలు. లింగపూర్ మండలం వంకమద్ది నుంచి పాట్కల్ మంగి వరకు రూ.140లక్షలు, లింగపూర్ మండలం ఆర్ అండ్‌బీ రోడ్డు నుంచి కన్నెపల్లి వరకు రూ.70లక్షలు, లింగపూర్ మండలం గున్నూర్ (కె)ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి సాముగూడ వరకు రూ.105లక్షలు, లింగపూర్ మండలం కుహుకపాటర్ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి వంకమద్ది (ఐ) వరకు రూ.70లక్షలు, లింగపూర్ మండలం లింగూడ పవర్ గూడ వరకు రూ.105లక్షలు, లింగపూర్ మండలం ఎల్లాపాటర్ నుంచి రాముగూడ వరకు రూ.70లక్షలు, లింగపూర్ మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి సుర్పంగూడ వరకు రూ.55లక్షలు, కెరమెరి మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి చిన్నుగూడ వరకు రూ.140లక్షలు, కెరిమెరి మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కట్టిగూడ వరకు రూ.70లక్షలు, కెరమెరి మండలం అగర్వాడ నుంచి లిమ్ గూడ వరకు రూ. 70లక్షలు, కెరమెరి మండలం ఆర్‌అండ్ బీ రోడ్డు నుంచి సర్పంచ్ గూడ వరకు రూ.70లక్షలు, కెరమెరి మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి దోబరగూడ వరకు రూ.105లక్షలు, జైనూర్ మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి బుసిమెట్ట వరకు రూ.70లక్షలు, జైనూర్ మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మనిగూడ వరకు రూ.35లక్షలు, జైనూర్ మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు శేకుగూడ నుంచి లొద్దిగూడ వరకు రూ.210లక్షలు, జైనూర్ మండలం కోలం మార్కగూడ నుంచి అషేపల్లి వరకు రూ.70లక్షలు, జైనూర్ మండలం సోంజిగూడ నుంచి రామునాయక్ తండా వరకు రూ.70లక్షలు, జైనూర్ మండలం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి జెండాగూడ వరకు రూ.35లక్షలు.

తిర్యాని మండలం చింతపల్లి నుంచి ఇర్కాపల్లి వరకు రూ.140లక్షలు, తిర్యాని మండలం గడలపల్లి నుంచి



వాంకిడి మండలంలో ప్రస్తుతం ఉన్న మట్టి రోడ్డు

మోడీకన్నెపల్లి వరకు రూ.210లక్షలు, తిర్యాని మండలం నాగుగూడ నుంచి బొజ్జుగూడ వరకు రూ.70లక్షలు. తిర్యాని మండలం దాబాగూడ నుంచి కౌటాన్ మోవాడ్ వరకు రూ.105 లక్షలు, తిర్యాని మండలం జడ్పీ రోడ్డు నుంచి ఎస్సీకాలనీ వరకు రూ.70లక్షలు, తిర్యాని మండలం కోలంగూడ నుంచి శ్రీరాంపూర్ వరకు రూ.70లక్షలు, తిర్యాని మండలం కుంటగూడ నుంచి పాతగూడ వరకు రూ.70లక్షలు,తిర్యాని మండలం డోర్లి చెక్ పోస్ట్ నుంచి తేకలొద్ది వరకు రూ.105లక్షలు, తిర్యాని మండలం బంధరేఘాట్ నుంచి ముల్కలమంద వరకు రూ.140 లక్షలు, తిర్యాని మండలం నాగులమ్మగుడి నుంచి దొండ్ల వరకు రూ.105లక్షలు, తిర్యాని మండలం చిన్నఅరెడిపల్లి నుంచి జడ్పీ రోడ్డు వరకు రూ.105లక్షలు, తిర్యాని మండలం మాణిక్యపూర్ నుంచి కోలంగూడ వరకు రూ.70లక్షలు, తిర్యాని మండలం జడ్పీ రోడ్డు నుంచి కొత్తగూడ వరకు రూ.210 లక్షలు, తిర్యాని మండలం జంగుగూడ నుంచి పుర్కగూడ వరకు రూ.105లక్షలు, ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం చిత్రుగూడ నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు రూ.70లక్షలు, గాదిగూడ మండలం దాబా (బి) నుంచి పునాగూడ వరకు రూ.175లక్షలు, గాదిగూడ మండలం మెడిగూడ నుంచి కౌటల వరకు రూ..70లక్షలు, గాదిగూడ మండలం రూపపూర్ నుంచి రూపపూర్ ఎస్సీ కాలనీ వరకు రూ.70లక్షల్లు, నార్నూర్ మండలం మాన్కపూర్ నుంచి మహాగావ్ ఆర్ అండ్ బీ రోడ్డు వరకు రూ.140లక్షలు, నార్నూర్ మండలం చిత్తగూడ నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు రూ.70లక్షలు, నార్నూర్ మండలం మన్కపూర్ నుంచి నాగల్ కొండ వరకు రూ.280లక్షలు, నార్నూర్ మండలం బెతల్ గూడ సోనాపూర్ నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు రూ.105 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### నియోజకవర్గ అభివృద్ధికి కృషి..

ప్రస్తుతం రోడ్లు లేని గ్రామాలకు దాదాపు అన్ని గ్రామలకు రోడ్లు మంజూరయ్యాయి. రోడ్ల మంజూరుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు,నియోజకవర్గంలో రోడ్ల మంజూరుతో పాటు మరిన్ని అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభిస్తాం, అలాగే నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజురుకు కృషి, సమస్యలు ఉన్న ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా.

**- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

# బీఆర్‌ఎస్‌తోనే అన్ని రంగాల అభివృద్ధి

సిర్పూర్(యు) అక్టోబరు 5 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని రంగాల అభివృద్ధి సాధ్యం అవుతుందని జడ్పీటీసీ కోవ అరుణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలు పర్చిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శవంతంగా ఉన్నాయని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబరాక్ ,రైతు భీమా,రైతుబంధు, దళితబంధు లాంటి ప్రధానమైన పథకాలు దేశంలో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు. ఈ పథకాలను చూసి ప్రజలు బీఆర్ఎస్ పట్ల ఎంతో అకర్షితులవుతున్నారని చెప్పారు. ప్రతి గ్రామంలో తమ ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యపర్చాలని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాశ్, సింగిల్ విండో చైర్మన్ కేంద్రె శివాజీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగ్వంత్‌రావ్, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు ఉన్నారు.

**• చీరెలు పంపిణీ చేసిన జడ్పీటీసీ**

సిర్పూర్(యు) మండల కేంద్రంతోపాటు నేట్నూర్, మహాగాంవ్ సిర్పూర్(యు),పాములవాడ గ్రామపంచాయతీల్లో మహిళలకు చీరెలు, యువతకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు.



మహిళ లకు చీరెలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ కోవ అరుణ

**• ఘనంగా కోవ అరుణ జన్మదినం**

సిర్పూర్(యు): మండల కేంద్రంలో జడ్పీటీసీ కోవ అరుణ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషలతో ఆయురారోగ్యలతో జీవించాలని ఆమెను ఆశీర్విదించారు. కార్యక్రమంలో జిల్లా గ్రాంథలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్, ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాశ్, సింగిల్ విండో చైర్మన్ కేంద్రె శివాజీ, ఆత్రం భగ్వంత్‌రావ్, సర్పంచులు ఆత్రం వీణబాయి, పెందోర్ నాగోరావ్, ఆత్రం జాలింషావ్, మెస్రం భూపతి, ఎంపీటీసీలు, ఎంపీడీవోలు మధుకర్, ప్రభుదయ, కార్యదర్శులు ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న జడ్పిటీసీ సభ్యురాలు కోవ అరుణ